


ఎన్.ఏ.టి వారి...
సీతారామ కళ్యాణం
N. త్రివిక్రమరావు

సీతా కళ్యాణము

-* సంగ్రహము *-

రామాయణము మనకు పవిత్ర గ్రంథము. త్రేతాయుగమున దుష్టశిక్షణకొరకు శ్రీ మహావిష్ణువు రామావతారమున సాక్షాత్కరించి దశకంఠ సంహారము పూర్తిచేసిన లీలయే రామాయణగాథ. భూలోకములో రామావతారమున వెలసిన ఆ మహావిష్ణుమూర్తికి సీతావతారమున వెలుగొందిన ఆదిలక్ష్మికి జరిగిన కళ్యాణమే "సీతారామకళ్యాణము" ఇదే మనకు లోక కళ్యాణము.

బ్రహ్మ వంశోద్భవుడూ, విశ్వవసుబ్రహ్మపుత్రుడూ అయిన దశకంఠుడు దానవ సార్వభౌముడై లంకారాజ్యము పాలిస్తుంటాడు. తన జాతికి శత్రువులైన దేవతలను జయించి త్రిలోకాధిపత్యము సంపాదించాలని బ్రహ్మదేవుణ్ణి తపస్సుతో మెప్పించి అజేయ బల పరాక్రమాలు వరంగా పొందుతాడు. ఆ వరబలంతో అలకాపురము కొల్లగొట్టి కుబేరుణ్ణి జయించి పుష్పక విమానము గ్రహించి ఆకాశ మార్గాన వస్తూ ఉండగా పుష్పకం అకస్మాత్తుగా ఆగిపోయింది. పార్వతీపరమేశ్వరులు నాట్యవినోదములో ఉన్నారనీ ఆ లీల ముగిసే వరకూ ఎవరూ ఆ వీధిని పోరాదనీ నారదునివల్ల తెలుసుకొని, వృధా కాలహరణంకన్న ఆది దంపతులనే సేవించుకు పోదామని కైలాస ద్వారానికి వెళతాడు. కాని నందీశ్వరుడు అభ్యంతరము చెపుతాడు. సోదరులను పంపించి శివదర్శనము కానిదే కదలనని అక్కడే శివధ్యాన మగ్నుడౌతాడు. అహంకార పూరితమైన అతని స్తోత్రము శివుని చెవికెక్కదు. అంత రావణుడు ఓర్పు పట్టలేక కైలాస శిఖరమే పెకలించుకు వెళ్ళాలని చూస్తాడు. ఆ బల ప్రదర్శనం శివుని నాట్య వినోదానికి అంతరాయం కలిగిస్తుంది. సదాశివుడు హేలగా కాలి బొటనవ్రేలు నొక్కుతాడు. ఆ బరువుతో రావణుడు నలుగుతాడు. నందీశ్వరుడు నవ్వుతాడు. ఆ పరిహాసం వలన అవమానముతో [illegible] నుగ్రహానికి పాత్రంగాని తనువు వ్యర్థమన్న నిరుత్సాహంతో కడుపులో[illegible] ప్రేగులు వీణ తీగలుగ చేసి పరమ భక్తితో వీణాగానము చేస్తాడు. [illegible] మధుర వీణానాదం చెవి సోకగానే శివుని కోపం చల్లారి పోతుంది. భ[illegible]తుని ముందు ప్రత్యక్షమౌతాడు. వీణారవముచేత, తనను మెప్పించి[illegible] లకు, అతని భక్తికి మెచ్చి రావణ బిరుదం ప్రసాదిస్తాడు, రావణుని కో[illegible] మేరకు నరవానరులు తప్ప తదితరులవల్ల మరణం లేకుండా వరమిస్తాడు

పరమేశ్వరుని వరబలంతో దిగ్విజయం చేసి దేవతాదీశ్వరులను పాదాక్రాంతులుగా చేసుకొని, తన సామ్రాజ్యంలో విష్ణుభక్తి నిషేధిం[illegible] శివదీక్షను నెలకొల్పుతాడు. ఆర్తి పాలైన అమరకాంతలు మహావిష్ణువు[illegible] దర్శించి మొరపెట్టుకుంటారు. సమయము రాలేదని అంతవరకు వేచియుండమని అభయమిస్తాడు.

పద్మాక్షుడనే రాజు మహాలక్ష్మిని కుమార్తెగా పొందాల తపస్సు చేస్తుంటాడు. అతని కోర్కె తీర్చటానికి లక్ష్మి అంగీకరించదు. చివరకు శ్రీమన్నారాయణుని ఆదేశానుసారం అతని యిం[illegible] మాతులుంగి పేర జన్మించి పెరుగుతుంది. నారదుని హితబోధ[illegible] ఆమెకు స్వయంవరము చాటిస్తాడు పద్మాక్షుడు: ఆహ్వానము చే[illegible] రావణుని నారదుడు దర్శించి యిది విష్ణుభక్తుని పన్నాగమని [illegible] కొల్పి రావణుని ఆ స్వయంవరానికి పంపుతాడు. నీలమే[illegible] తప్ప అన్యులను పెళ్ళాడదన్న మాటమీద కలహ

...దికి పోతుంది. మహాజలాప్య శెత్తి సీత అవలీలగా నెట్టి ... తెస్తుంది. ఈ వార్త ... ప్రతి దృష్టిదోషపరిహారానికి నిత్య తులసీవ్రతం చేయిస్తు... ంటావికి వచ్చిన అరుంధతికి కుంకుమ పెడుతూ ఉండగా సీత ... గ ... తగిలి నొసట నెత్తురు చిమ్ముతుంది, అరుంధతి కోపగించి భర్తృ వియోగానికి నిందకు పాత్రురాలవౌతావని సీతను శపిస్తుంది. జనకుడు అరుంధతిని అనునయించి సీత భర్త ఎవ్వరని అడుగగా అది దేవ రహస్యమనీ, మీ యింటనున్న శివధనస్సును ఎవ్వరు ఎక్కుపెట్టగలిగితే అతడు సీతాపతి అవుతాడని చెపుతుంది. ఆ ప్రకారము శివధనస్సును ఎక్కుపెట్టగలవారికి సీతనిచ్చి కళ్యాణం చేస్తానని జనక మహారాజు స్వయంవరము చాటిస్తాడు.

రాక్షసులచేత బాధలుపడ్డ మహర్షులు విశ్వామిత్రుని శరణు వేడుతారు. విశ్వామిత్రుడు యాగం సంకల్పించి రక్షకుణ్ని యోగ దృష్టితో అన్వేషించి నారాయణాంశ సంభూతుడైన కోదండరాముణ్ణి, అయోధ్యానగరంలో చూస్తాడు. దశరథమహారాజును యాగరక్షణకు రాముని పంపమని అడుగుతాడు. మనసొప్పక పోయినా వశిష్ఠుని బోధ విని పంపుతాడు. రాముని వెంట లక్ష్మణుడు కూడ బయలు దేరుతాడు.

దారిలో రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు తానెరిగిన శస్త్రాస్త్రాలన్నీ ప్రసాదిస్తాడు. మధ్యేమార్గంలో రాముడు తాటకను [illegible]స్తాడు. ఆ కోపముతో యాగ విధ్వంసానికి పూనుకున్న మారీచ, సుబాహులలో సుబాహుడు చనిపోతాడు. మారీచుడు చావు తప్పి ప్రాణాలతో రావణుని దర్బారులో పడతాడు.

యాగ పరిసమాప్తి [illegible] మహర్షి మండలి రక్షకుడైన రాముణ్ని దీవిస్తూ ఉండగా జనకమహారాజు దూతలు వచ్చి విశ్వామిత్రుణ్ని ...స్యసమేతంగా స్వయంవర దర్శనానికి మిథిలానగరానికి ఆహ్వానిస్తారు. రామలక్ష్మణులతో విశ్వామిత్రుడు కదలి మిథిలకు పయనిస్తుంటాడు రామపాదస్పర్శతో గౌతమపత్ని అహల్యకు శాపవిమోచన మౌతుంది.

జనక మహారాజు విశ్వామిత్రునికి, రాఘవులకూ స్వాగతం చెపుతారు. నారద ప్రోత్సాహమువల్ల రావణుడు కూడ స్వయంవరం భగ్నము చేస్తానని మిథిలకు చేరతాడు. దేవీపూజకు వచ్చిన సీతను దేవాలయంలో చూస్తాడు. స్వయంవరం మొదలు పెడతాడు. శివధనస్సును తెచ్చి మండపంలో ఉంచి నియమాలు ప్రకటిస్తాడు. అంతలో రావణుడు మండపంలో జంగమ వేషంలో ప్రవేశించి జనకుని తూలనాడి తుదకు శివధనస్సును ఎక్కుపెట్టాలని ఎత్తి చేతగాక, విల్లును పైనవేసుకొని, నేలపడతాడు. విశ్వామిత్రుని ఆదేశముతో రాముడు మండపం మధ్యలోకి పరిక్రమించి విల్లెత్తి నారి సంధిస్తాడు. విల్లు పెళ్లని విరిగిపోతుంది. ముల్లోకాలు సంతోషించునై. సీతాదేవి రాముని మెడలో పూలమాల వేస్తుంది. జనకమహారాజు దశరథమహారాజునకు ఈ వార్త తెలిపి సీతారామ కళ్యాణానికి తరలి రమ్మని శుభలేఖ పంపుతాడు.

పరాభవ తరంగాలలో భగ్నహృదయుడైన రావణుడు ఎలాగయినా సీతారామ కళ్యాణము జరక్కుండా చేయాలని తాను మాయారాముని వేషంలో బయలుదేరుతాడు. ఈ తడవకూడ అతని ప్రయత్నం ఫలించదు. అవదు సీతను వదలి మరలుగాని రాముని మాయవేషం వచ్చి

ృక్షుని చంపుతాడు. కుమా... మా... ంగిని పట్టుకొన... ఆమె అందరుండా అదృశ్యమౌతుంది. రావణుడు ఖిన్నుడై ... చేరుకుంటాడు.

పద్మాక్షుని యింటిలో మాయమైన మాతులుంగి కుశధ్వజపే మహర్షి ఆశ్రమంలో వేదాధ్యయనవేళ ప్రత్యక్షమై రక్షణ కోరుతుంది. మహర్షి యోగశక్తిచే ఆమె కథను గ్రహించి "వేదవతి" యని నామకరణము చేసి, హిమాచలంమీద తపస్సు చేసి నీ అభీష్టము నెరవేర్చుకోమని దీవించి పంపుతాడు.

మాతులుంగివల్ల జరిగిన పరాజయంతో రావణునికి విష్ణువు మీద పగ మరీ హెచ్చు మీరుతుంది. ఎలాగైనా ఆ నారాయణుని ఎదరవడి కసి తీర్చుకోవాలను కుంటాడు. భక్తికంటె పగ సులభమైన మార్గమనీ ధర్మనిలయాలైన గోబ్రాహ్మణ స్త్రీలను హింసిస్తే తానే వెదుక్కుంటూ యెదురవుతాడనీ నారదుడు ఉసిగొల్పుతాడు. పరేనని లంకాధీశ్వరుడు పగ సాధించటానికి బయలుదేరుతాడు. ఆకాశాన వెళుతూ అలకాపుర ప్రాంతంలో విహరిస్తున్న రంభను చూచి ఆమెను చెఱపడతాడు. అవమానితురాలైన రంభ విషాద గాథను ఆమె ప్రియుడు 'నలకూబరుడు' తెలుసుకొని ఇకపై బలాత్కారంగా ఇష్టంలేని ఇంతిని తాకితే నీ తల వేయి వ్రక్కలవుతుందని రావణున్ని శపిస్తాడు.

రావణుడు రంభను వదలి హిమవత్పర్వత ప్రాంతంలో వస్తూ తపోనిష్ఠలో ఉన్న వేదవతిని చూచి మాతులుంగిగా గుర్తించి పట్టుకో బోతాడు. అతని చేతి సీద ఆమె శిరోజాగ్రానికి సోకుతుంది. అపవిత్రమ...దని ఆగ్రహించి, నీ యింటనే పుట్టి నిన్ను సర్వనాశనం చేస్తానని ...న పట్టి యోగాగ్నిలో భస్మమై పోతుంది. విరహోద్రిక్తుడయిన ...

...ట్టిలో పెట్టుకొని లం... చేరుకుంటాడు ... వరి పేటిక విప్పి చూ... భ... భస్మకెక్కిస్తుంది. ఆ భస్మం ... రూపుగా కప్పిస్తుంది. ఆ భస్మం అంతఃపురములో ఉండరాదని నిశ్చయించి ఒక పేటికలో పెట్టి సముద్రము దాటించమని భటులను పంపుతుంది. వారా పెట్టెను తెచ్చి మిథిలానగర ప్రాంతములో భూమిలో పాతిపెట్టి వెళ్ళిపోతారు.

కోసల రాజ్యాధిపతియైన దశరథ మహారాజు సంతానాపేక్షతో ఋష్యశృంగుని పర్యవేక్షణలో పుత్రకామేష్టి చేస్తూ ఉంటాడు. దేవతలు శ్రీమన్నారాయణుని దర్శించి రఘువంశములో దశరథునికి జన్మించి తన వాగ్దానం చెల్లించుకోమని ప్రార్థిస్తారు. నారాయణుడు అంగీకరిస్తాడు.

ప్రజాపత్య పురుషుడు తెచ్చి యిచ్చిన 'పాయసాన్ని' దశరథుడు తన భార్యలు ముగ్గురికీ పంచిపెడతాడు. దిన్నాంతా సంభరితులై రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు వారికి జన్మిస్తారు.

నారద ప్రేరితుడై మిథిలానగరాధిపతి జనకమహారాజు కూడ సంతానం కోసం యజ్ఞం చేయాలని నిశ్చయించుకొని యజ్ఞవాటికను దున్నుతూండగా నాగేటి చాలులో ఒక పెట్టె దొరుకుతుంది. తెరచిచూస్తే అందులో మహా తేజస్సంపన్నురాలైన బాలిక గోచరిస్తుంది. ఆమెకు 'సీత' అని నామకరణం చేసి మిథిలా రాజదంపతులు అల్లారు ముద్దుగా పెంచుతూంటారు. ఒకనా డామెకు చెలికత్తెలతో బంతులాడుచుండగా బంతి పరుగెత్తి మందిరములో 'శివ ధనస్సున్న' మందిరం

సీతా వేషధారిణియైన తన చెల్లెలు సూర్పణఖను చేజిక్కించుకు పోతాడు. మాయావేషధారులైన అన్న చెల్లెలు ఒకరి నొకరు ప్రేమించు కొని వంచితులౌతారు. అంతలో నారదుడువచ్చి తన వల్లకానిపని పరుల వల్లనైనా చేయించుకోవడం మంత్రిమంతుల లక్షణమని రావణుని పరశు రామునియొద్దకు పంపుతాడు. శ్రీరాముడు శివధనస్సును విరచాడని యిదంతా రాజలోకం కలసి చేస్తున్న శివాపచారమని చెప్పగానే భృగురాముడు కోపముతో రఘురాముని మీదికి బయలుదేరుతాడు.

అప్పటికే సీతారామ కళ్యాణం మహావైభవంగా జరిగిపోతుంది. పెద్దల ఆశీస్సులు అందుకున్నారు. అంతలో పరశురాముడు పెళ్ళిపందిటిలో ప్రవేశించి, శ్రీరాముని దుర్భాషలాడుతూ హుంకరిస్తాడు. జనకుడు. దశరథుడు ఎన్నో శాంతి వచనాలు చెప్తారు. లాభం లేకపోతుంది. రఘు రాముడుకూడ ఎంతో వినయంగా సమాధాన పరుస్తాడు. పెడచెవినిపెట్టి చేతనున్న వైష్ణవ ధనస్సు ఎక్కుపెట్టమని అందిస్తాడు। రఘురాము డావింటి కొనముట్టగానే పరశురామునిలోని తేజస్సంతా దశరథరామునిలో [illegible]స్తుంది. భృగురాముని అహంకారము నన్నగిల్లి రామచంద్రుని నిజ స్వరూపము కనిపిస్తుంది. తప్పంగీకరించి పరాభూతుడైన భార్గవరాముడు తిరిగి తపస్సుకు వెళ్ళిపోతాడు. సమావేశమయిన సురనర మహర్షిగణం, శ్రీరామచంద్రుని స్తుతించి, సీతారాములమీద పుష్పవర్షం కురిపిస్తారు, ఆనాడు సకల సురముని జనగణములకు నయనానందకరమయిన సీతారామ కళ్యాణమును, ఆ కళ్యాణముతోబాటు జరిగిన భరత. లక్ష్మణ. శతృఘ్నుల కళ్యాణములను మీరుచూచి తరించ గోరుచున్నాము.

సీతారామ కళ్యాణమే లోకకళ్యాణము

ఈ కళ్యాణ మహోత్సవము

చూచిన వారికి సకల సిరిసంపదలు కలుగుగాక !

శ్రీ శ్రీ శ్రీ

★

★

★ పాటలు ★

1. నారదుడు — పి. బి. శ్రీనివాస్

దేవ దేవ పరంధామ నీలమేఘ శ్యామా
దేవ దేవ పరంధామ నీలమేఘ శ్యామా
అఖిల [illegible] సృష్టిజేసి – ఆడి పాడి అంతలోనే
ఆడెదవు బొమ్మలాట – నటన సూత్రధారీ
దేవ దేవ పరంధామ నీలమేఘ శ్యామా
నిన్ను విడిచి తనను మరచి
హుంకరించు అహంకారి
కానలేరురే నీమహిమ – నటనసూత్రధారీ ॥దేవ॥
పరమ పురుష నీదు కరుణ – పరుగుదీయు కుంటివాడు
మాతయౌను గొడ్రాలె – నటన సూత్రధారీ ॥దేవ॥

2. రావణాసురుడు — ఘంటసాల

కానరార కైలాస నివాస
బాలేందు ధరా జటాధరా హర ॥కాన॥
భక్తజాల పరిపాల దయాళా
హిమశైలసుతా ప్రేమలోలా ॥కాన॥
నిన్నుజూడ మది కోరితిరా
నీ సన్నిధానమున చేరితిరా ॥నిన్ను॥
కన్నడ సేయక కన్నులు చల్లగ
మన్నన సేయర గిరిజా రమణా ॥కాన॥
సర్ప భూషితాంగ కందర్ప దర్ప భంగా
సర్ప భూషితాంగ కందర్ప దర్ప భంగా
భవ పాశ నాశ పార్వతీ మనోహర
హే మహేశ వ్యోమకేశ త్రిపురహర ॥కానరార॥

3. రావణాసురుడు — ఘంటసాల

జయత్వద భ్రవిభ్రమ భ్రమ ద్భుజంగ మస్ఫుర
ద్ధగ దగ్ద ద్వినిర్గమ త్కరాళ ఫాలహవ్యవాట్
ధిమి ధిమి ధిమిధ్వనన్ మృదంగ తుంగ మంగళా
ధ్వని క్రమ ప్రవర్తిత
ప్రచండ తాండవశ్శివహా ఓం నమః శివాయః
అగర్వ సర్వమంగళా కళా కదంబ మంజరీ
రస ప్రవాహమాధురీ విజృంభణా మధూ వ్రతం
స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమమంత కాంతకం భజే
ఓం నమశ్శివాయః
ప్రఫుల్లనీల పంకజ ప్రపంచకా విమచ్ఛటా
విడంబి కంఠకంధరా రుచి ప్రబంధ కంధరం
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదాంధ కచ్ఛిదం తమంత కచ్ఛిదం భజే
ఓం నమశ్శివాయః

4. రావణాసురుడు — ఘంటసాల

పరమ శైవాచార పరులలో నత్యంత
ప్రియుడనన్న యశము కల్పించినావు

తల్లికోరిక తీర్ప దలచి వేడగ ఆత్మ
లింగమ్ము ప్రేమ నొసంగినావు
మును కుబేరుడు దోచుకొనిన లంకాపురి
విభవంబు మరల నిప్పించినావు
తలచుడే తడవుగా దర్శన భాగ్యమ్ము
కరుణించి పీడవై కాచినావు
స్వామీ భవదీయ దర్శనోత్సాహి నగుచు దరియ
యీవేళ యీ నిషేధమ్ము లేల
వైరమేలయ్య మరచి నా నేరములను
కరుణ గనవయ్య కైలాస గిరినివాస.

5. రావణాసురుడు — ఘంటసాల

హే పార్వతీనాథ కైలాస శైలాగ్రవాసా
శశాంకార్ధ మౌళీ ఉమాదేవతోల్లాసి సవ్యాంగ భాగా
శ్రితానందదాయి స్మితాపాంగ భస్మీకృతానంద
ంగాధరా సర్వసంతాప హరా హరా
శివా సదాశివా - నీయున్న చందంబు నేనెంత
యూహింపగా వచ్చు - వేదములన్నిన నాదమ్ములన్నిన
ధైర్యంబులన్నిన మర్మంబు లన్నిన
సర్వంబులన్నిన - నీ లెంకనై నట్టి దాసుండనైనట్టి
నన్నున్ దయాళుండవై ప్రీతి రక్షింపవే
తన్ను వైరింతవే దేవ మన్నింపవే - దేవదేవా మహాదేవా
నమస్తే నమస్తే నమః

6. — ఎమ్. ఎస్. రామారావు

షష్టిర్యోజన విస్తీర్ణం
శతయోజన మున్నతం - అష్టద్వార పుర్లీలంకా
సప్తప్రాకార శోభితం - త్రికోట కంటకం చైవా
నవకోటి శివాలయం - చాతుర్లక్షంచ వీధీనాం రావణేన మరక్షితం

7. రావణాసురుడు — ఘంటసాల

దానవకుల వైరి దర్పంబు వర్ధించు
చదువు లెవ్వరుగాని చదువరాదు
సురపక్షపాతి విస్ఫురణకై గావించు
యాగంబు లేవియు సాగరాదు
అమరుల మేలుకై ఆచరించెడి యజ్ఞ
గుండంబులం దగ్ని మండరాదు
హర నామమేగాని హరి నామధేయంబు
త్రిజగాన నెవ్వరు స్మరించరాదు
అమరలోక విజేత లంకాధినేత
రావణుని శాసనంబు నిరాకరించు
విష్ణుదాసుల బట్టి తేర్ చెర బిగట్టి,
చెఱను నెట్టుదు దానవ శ్రేష్ఠులారా!

8. పద్మాతుడు — యం. యస్. రామారావు

లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం
శ్రీరంగ ధామేశ్వరీం దాసీభూత సమస్త దేవవనితాం
లోకైక దీపాంకురాం – శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవ
బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం
సరసిజాం వందే వందే వందే ముకుంద ప్రియాం.

9. పద్మాతుడు — ఎమ్. ఎస్. రామారావు

పద్మాననే పద్మిని పద్మహస్తే – పద్మాలయే పద్మదళాయతాక్షే
విశ్వప్రియే విష్ణు మనోనుకూలే-త్వత్పాద పద్మం మయి సన్నిధత్స్వ

10. మండోదరి — సుశీల

వీణా.... పాడవే.... రాగమయీ
పాడవే రాగమయీ ॥పాడవే॥
లంకానాథుని రమణీయగాథా ॥లంకా
పాడవే రాగమయీ...
రాగములో అనురాగము కలిపి ॥రాగము॥
శివమోగములో భోగముతెలిపి
జగమే ప్రేమకు నెలవుగజేసే ॥జగమే॥
కవితా వతంసుని రమణీయగాథా పాడవే రాగమయీ....
వీణామాధురి శివుమురిపించి ॥వీణామా
విక్రమ ధాటిని అమరుల నొంచి
కనులా సైగల నామన పేలే ॥కమలా॥
కైకసి సూనుని కమనీయగాథా....
పాడవే రాగమయీ.... ॥వీణా పాడవే॥

11. నారదుడు — ఎ. వి. శ్రీనివాసన్

జమున కచ్చడాల్ గట్టిన మనువెట్లైన
కోరి యముతోడ తొడగొట్టు ధీరులైన
వయసు సొగసుమ పొంగాడు వన్నెలాడి
ఓరగంటమ గనిన దాసోహ మనరే

12. రంభ — లీల

సరసాల జవరాలను నేనేగద
మురిపాల వెలబోయు భామలలోన ॥సరసా
బంగారు రంగారు మైజిగిలోన-పొంగారు వయసూ పొంకములోన
సంగీతనాట్యాల నైపుణిలోన – నాసాటి నెరజాణ కనరాదుగా ॥సర
మగువల నొల్లని మునివర్యైనా – నానగు మొగమున గన చేజాచడా
యోగము మోగము దానములన్నీ – నాబిగి కౌగిలి సుఖమునకేగా

18. రావణుడు — ఘంటసాల

నెలత యిటువంటి నీమాట నీదుపాట
నీ వంపుచూపు నీ నడల్ నెమ్మి నివగ

జనక తొరకునే సామాన్య కాముకునకు
బహు తపంబులు గావించి బడయకున్న

14. రంభ — లీల

పౌలుపగు బ్రహ్మవంశమున బుట్టి శ్రుతుల్ పఠించి ఘోర వి
ష్ఠల తపముల్ ఘటించి బహు సత్క్రియలాదిన మిమ్ము వంటి పె
ద్దలే తగు నావియున్ వరుసదప్పి చరించిన ధాత్రిలోపలన్
ఖలులిక బాయ పేడదె కాపథముల్ దనుజాది నాయకా

15. రావణాసురుడు — ఘంటసాల

జనకుండు సుతుడును జన్మంబు చేసిన
వనితా వారేమి గావలయు సీత
అన్నదమ్ములు సోమయాజులై వెలసిన
అలన వారేమి గావలయు సీత
బావయు మరదియు బవరాన గూలిన
చెలువ వారేమి గావలయు సీత
అల్లుండు మానుడు అని త్రెళ్ళి వచ్చిన
పొలతి వారేమి గావలయు సీత
వాలి తనూభవు గణియింప వచ్చితేని
పరతి మాతోడ మాటాడ వశమె సీత
చాలు ఇక చాలు వెర్రి వాదాలు మాని
నోరు మూసి ఏలవే చిగురు బోడి

16. అవతార వర్ణన — ఘంటసాల

గోవింద మాధవ దామోదరా
జయ గోవింద మాధవ దామోదరా
జగదానంద కారణ నారాయణా
గోవింద మాధవ దామోదరా
శ్రుతులు హరించి జలనిధి
దాగిన సోమక దానవు త్రుంచి
వేదోద్ధరణము చేసిన వీరా
మీనాకార శరీర నమో - మీనాకార శరీరా
పాలసముద్రము దానగ చేసీ - మందర శైలము కవ్వము జేసీ
వాసుకి కవ్వపు త్రాటిని జేసీ — సురదానవులు తరచగా గిరినీ
మోసిన కూర్మశరీరా నమో గిరిని మూపున మోసిన కూర్మశరీరా
పుడమిని బట్టి చాపగ చుట్టి - కడలిని దాగిన హిరణ్యాక్షునీ
కోరలగొట్టి ధరణిగాచిన వీర వరాహ శరీర
నమో వీర వరాహ శరీరా
సర్వమయుడవగు నను నిందించే - హిరణ్యకశిపుని వధియించి
ప్రహ్లాదుని పరిపాలన జేసిన - నరసింహాద్భుత రూపా
నమో నరసింహాద్భుత రూపా
సురలను ద్రోవ మూడడుగుల నేల — బలిని వేడి యిల నింగిని నిండి
మూడవపాదము బలి తల మోపిన - వామన విప్రకుమారా
నమో వామన విప్రకుమారా

ధరణీ నాథుల శిరములగొట్టి — సురలోకానికి నిచ్చెనగట్టి
తండ్రికి రుధిరము తర్పణచేసిన — పరశుధరా భృగురామా
నమో పరశుధరా భృగురామా ।గోవింద మాధవ।

17 లీల

వేయికన్నులు చాలవుగ - వేడుకైన మా సీతను చూడ ।వేయి॥
జనకుని యింటను చందమామలా — దినమొక వన్నెగ వర్ధిల్లి
కన్నవారి కన్నులు చల్లగ - అలరువాడే సీతనుచూడ ।వేయి।
తూగుటూయెల తొడి చెలులతో - గగనవీధిలో తేలియాడుతూ
వింతవింత పూబంతు లాటలా-వేడుకచూపే సీతనుచూడ ।వేయి।

18. విశ్వామిత్రుడు ఎం. యస్. రామారావు

కౌసల్యా సుప్రజారామా - పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నర శార్దూలా — కర్తవ్యం దైవ మాహ్నికం

19. నారదుడు పి. బి. శ్రీనివాస్

వంది వపమాన పరచి పన్నగ విభూష
పరమడుగు వేగ నడుచ వానరుల మరచి
తెచ్చుకున్నావు నీ మెడకు ఉచ్చు నీవే
తరుణ మొసగూడె వారికి దానవేశా ।

20. సరస్వతి లీల

పూవి బొమ్మకు ప్రాణము పోయగలదు
ఎందు దొరరాని అందము ఈయగలదు
సకల సౌభాగ్య భాగ్య మొసంగ గలదు
కాని తలవ్రాత మాన్ప శక్యమే విధాతా ।

21. నారదుడు పి. బి. శ్రీనివాస్

భూమికి ప్రదక్షిణము చేసి మూడుసార్లు
ఎవరు మునుముందుగా యిట కేగుదెంచు
ఆ మహాత్ముడే పరమేష్టి కల్లుడగును
ఆలసింపక చనుడెంతు అమరులారా ।

22. నారదుడు పి. బి. శ్రీనివాస్

చిరునగవు చిందు మోము తామరల నేలు
కనులు వెడద యురమ్ము మోకాళ్ళనంటు
బాహువులు చూచి పురుషులే భ్రమసిపోవ
తరుణి మరులూని విలువున కరగిపోదే ।

22. సీత మరియు మండోదరి సుశీల

సీత : జగదేక మాతా గౌరీ - కరుణించవే భవానీ ।జగదేక।
మనసారా శివుని ధనువూపంచి - జనకుని కోరిక తీరుపజేసీ
మనసిజ మోహను రఘుకులేశుని - స్వామిని జేయవె
మంగళగౌరీ ।కరుణించ।

మండో: నీ పదములనూ లంకాపతినే - నా పెన్నిధిగా నమ్మికొంటివే
నావలె కాపద కలుగనీయక - కాపాడగదె మంగళగౌరి
।కరుణించ। ।జగదేక మాతా।

24. నేపథ్యం ఎం. యస్. రామా

శ్రీ రాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజానుబాహు మరవిందదళాయ తాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి

25 మాయసీత & మాయారాముడు

ఘంటసాల & సుశీల

మాయసీత: ఓ సుకుమార నినుగని మురిసితిరా
విలు వలచేర రారా ఏలరా ॥ఓసుకుమార

మాయసీత: కనులా నిన్ను చూచిన నాడే
మనసూ పిచ్చై పోయెనురా
శివునివిల్లూ విరచిన నాడు
నేనే కానుక నైతినిరా ॥ఓసుకుమార

మాయారామ: తొలి నీమోము చూచిననాడే-నాలో మోహము రేగినదే
తాళగలేనే నీ ఎడబాటూ - వలపులు తీరిచి ఏలవె దేలా
సుకుమారి ఓ సుకుమారి వినుగన మనసగునే
వావగదీర్చి ఏలవే జానకీ ఓ సుకుమారి

మాయాసీత: } మనసొకటాయె మమతలు తెలిసెనుగా
మాయారామ: } మది చిగిరించు వాంఛ తీరనుగా

26. కళ్యాణము పాట

సుశీల

సీతారాముల కళ్యాణం చూతము రారండి
శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి
సిరి కళ్యాణపు బొట్టును పెట్టి
మణి బాసికమును నుదుటను కట్టి
పారాణిని పాదాలకు బెట్టి
పెళ్ళికూతురై వెలసిన సీతా ॥కళ్యా

సంపంగి నూనెను కురులను దువ్వి-సొంపుగ కస్తూరి నామము దీర్చి
చంప జవ్వాజి చుక్కను బెట్టి-పెండ్లికొడుకై వెలసిన రాముని ॥కళ్యాణము
జానకి దోసిట కెంపుల ప్రోవై - రాముని దోసిట నీలపు రాశై
ఆణి ముత్యములు తలంబ్రాలుగా - శిరమున మెరసిన సీతారాముల
॥కళ్యాణం చూతము

27 పరశురాముడు:

ఎం. ఎస్. రామారావు

శ్రీరామరామ త్రిలోకాభి రామా
గుణాతీత నీవేగదా పద్మ పత్రాక్షా
దుష్ట సంహారకా శిష్ట సంరక్షకా - ధర్మసంస్థాపకా
నిన్ను నేగావకే గర్వబుద్ధిన్
కఠిన నిష్ఠురం బాడితిన్
సైపు నాపాపముల్ నాకు
జ్ఞానోదయంబయ్యె నో రాఘవా
నా రూపమున్ నీవ నాభావమున్నీవ
నే భంగమొందెంది నీకోడుటల్
విందగాదెందు నో ఇనకులేంద్రా
దయాసాంద్రా హే రామచంద్రా
నమస్తే నమస్తే నమః

23 నేపథ్యగాయము

ఎం. ఎస్. రామారావు

మంగళం కౌసలేంద్రాయ – మహనీయ గుణాబ్ధయే
చక్రవర్తి తనూజాయ - సార్వభౌమాయ మంగళం
వేదవేదాంత వేద్యాయ – మేఘ శ్యామల మూర్తయే
పుంసాం మోహన రూపాయ - పుణ్యశ్లోకాయ మంగళం.

-: తారాగణం :-

యన్. టి. రామారావు	బి. సరోజాదేవి
గుమ్మడి	మణి
నాగయ్య	స్వర్ణ
కాంతారావు	ఛాయాదేవి
హరనాథ్	అరుణకుమారి
కె. వి. యస్. శర్మ	మోహన
మిక్కిలినేని	కుచలకుమారి
ఉదయకుమార్	జ్యోతి
ఏ. వి. సుబ్బారావు	రాధిక
ఏ. వి. సుబ్బారావు (జూ)	రాజారెడ్డి
శివరావు	శోభనబాబు
వాలిశెట్టి కోటేశ్వరరావు	తెర్లి అప్పారావు
వల్లభజోస్యుల శివరామ్	గోపాలకృష్ణ

మొదలగువారు

టెక్నీషియన్లు :

కథ—సేకరణ	ధనేకుల బుచ్చివెంకటకృష్ణచౌదరి
పాటలు-మాటలు	సముద్రాల రాఘవాచార్యులు
సంగీతం	గాలిపెంచల నరసింహారావు
డ్యాన్సు	వెంపటి సత్యం
దుస్తులు	అచ్యుతం
కళ	టి. వి. యస్. శర్మ
కూర్పు	వీరప్ప
స్టిల్సు	నాగరాజరావు
నిర్మాణ సంచాలకుడు	పుండరీకాక్షయ్య
సంయుక్త దర్శకుడు	ఐ. యన్. మూర్తి
ఫొటోగ్రఫీ	రవికాంత నగాయిచ్

నిర్మాత: **యన్. త్రివిక్రమరావు**

ఈస్టిండియా రిలీజ్